## రైతు సంఘం రేణిగుంట మండల మహాసభ విజయవంతం

### మండల అధ్యక్షుడిగా మునిరామయ్య..కార్యదర్శిగా గుణశేఖర్ ఎన్నిక



**రేణిగుంట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 14 :**
రేణిగుంట జిఎం వీధి పుచ్చలపల్లి సుంద రయ్య భవన్‌లో ఆదివారం మధ్యాహ్నం జరిగిన రైతుసంఘం మండల మహాసభలో 13 మంది సభ్యులతో కొత్త కమిటీ ఎన్నికైంది. అధ్యక్షుడు: మునిరామయ్య, ప్రధాన కార్యదర్శి: గుణశేఖర్, కోశాధికారి: చీరాలయ్య, ఉపాధ్యక్షులు: సుబ్రహ్మణ్యం, గోపిసహాయ కార్యదర్శులు: మాధవి, మునిరాజా,కమిటీ సభ్యులు: చంద్ర, నాగరాజు, ఛాలెంజ్, చిట్టెమ్మ, ఈశ్వరయ్య, వెంకటస్వామి ఈ సమావేశానికి ముఖ్య అతిథులు గా జిల్లా అధ్యక్షుడు రంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి హేమలత హాజర య్యారు.వారు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో టమోటా రైతులు కిలోకు రూ.5 -6 మాత్రమే పొందుతున్నారని, కనీసం రూ.20-25 ధర ప్రభుత్వమే నిర్ణయించి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మామండూరు గ్రామంలో ఏనుగుల వల్ల పంట నష్టంకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. జి.పాలెం పంచాయతీ నల్లపాలెం రైతుల పంటలను నాశనం చేస్తున్న పెంపుడు పందుల యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మహాసభలో రైతుల సమస్యలపై స్పష్టమైన తీర్మానాలు ఆమోదించబడ్డాయి.

### రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలను

## ప్రైవేటీకరించడాన్ని తప్పుపట్టిన

### రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 14:**



శ్రీకాళహస్తి రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ఏర్పాటు చేసిన 17 మెడికల్ కళాశాలలు ప్రజలకు కనువిందు చేస్తున్నాయి. వాటిలో 5 కళాశాలలు ఇప్పటికే ప్రారంభమై 750మంది విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించాయి. అంతేకాక 2024 ఎన్నికలకు ముందు విజయనగరం, పులివెందుల మెడికల్ కళాశాలలు కూడా ప్రారంభమయ్యాయి. కానీ ఆ తర్వాత ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఈ రెండు కళాశాలలకు ఇండియన్ మెడికల్ కౌన్సిల్ కేటా యించిన 50 సీట్లు చొప్పున తిరస్కరించి, సీట్లను రద్దు చేయమని లేఖ రాయడం దురదృష్టకరం అని ఆయన తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీ కరించడం ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందని ద్రాక్షపండు లా చేస్తున్నది అని షేక్ సిరాజ్ భాష ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిని గ్రాఫిక్స్‌తో చూపించినట్లే, ఈ కాలేజీలను కూడా కట్టని భవనాలుగా చూపిస్తు న్నారా అని ఆయన ప్రశ్నించారు. నిజాని కి,ఈ కాలేజీలు కట్టబడినవే అని, ఒక్క సారి వెళ్లి చూసిన వారికే వాస్త వం అర్థమ వుతుందని ఆయన పేర్కొన్నారు.అలాగే మా నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేసినట్టుగా, రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించడానికి ప్రయత్నిస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తాము అని అన్నారు.

## రేణిగుంటలో ఘోర రోడ్డు ప్రమాదం

### మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ మణి





**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్14 :**
రేణిగుంట మండలం మర్రిగుంట సర్కిల్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారిపై ముందుకు వెళుతున్న లారీని వెనుక నుంచి వస్తున్న ఈచర్ వాహనం (కోళ్ల లారీ) ఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఈచర్ వాహనంలో ఉన్న ముగ్గురు గాయ పడగా, వారు లారీ ముందు క్యాబిన్‌లో ఇరుక్కుపోయారు.వెంటనే స్పందించిన గాజులమన్యం పోలీస్ కానిస్టేబుల్ మణి స్థానికులతో కలిసి రక్షణ చర్యల్లో పాల్గొన్నారు. వేరొక లారీకి తాడు కట్టి వాహనాన్ని లాగి, గాయపడిన వారిని బయటకు తీశారు. గాయపడిన వారిని మెరుగైన చికిత్సకోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. కర్తవ్యాన్ని మించి మానవ త్వాన్ని చాటుకున్న పోలీస్ మణిని స్థానికులు ప్రశంసిస్తూ "శభాష్ పోలీస్" అంటూ అభినందించారు.



## అంగరంగ వైభవంగా దుర్గమ్మ మండల అభిషేకం కార్యక్రమం

**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 14:**
చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం అగ్గిసేను పల్లి గ్రామంలో నూతనముగా నిర్మించిన అంగరంగ వైభవంగా దుర్గమ్మ గుడి మండల అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త సవిరెడ్డి రాజారెడ్డి అమ్మవారి వేషం వేసి ఊరేగింపుగా బయలుదేరి భక్తులకు దర్శనం ఇచ్చిఆశీర్వదించారు. ఆలయ కమిటీ తరఫున వచ్చిన భక్తులకు అన్న ప్రసాదాలు ఏర్పాటు చేయడం జరిగినది తాళమేళాలతో భజనలతో అమ్మవారు ఊరేగింపు జరిగినది.

## అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శన

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 14:**



శ్రీకాళహస్తి పట్టణంలోని రోటరీ క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన చిన్నారుల నృత్య ప్రదర్శన అలరించింది.శ్రీరామ్ నగర్ కాలనీలోని సాయిబాబా సత్సంగకేంద్రం 22వ వార్షికోత్సవంపురస్కరించుకొని రోటరీ క్లబ్‌లో చిన్నారుల నృత్య ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు సాయిబాబా గీతాలకు చేసిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. మా ఇంటి దైవం మా కంటి దీపం నీవేలే సాయి అంటూ సాయిబాబాను స్తుతిస్తూ చిన్నారులు దర్శిని, జ్ఞాపిక, చందన, లోహిత్, రాజీవిని, జయవాణి బృందం చేసిన భరతనాటి ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకుంది.

# విశ్వకర్మ జయంతిని జయప్రదం చేయండి

## విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి సత్యరాజ్

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,సెప్టెంబర్ 14:**
కుప్పం పట్టణంలోని విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ భవనంలో ఈనెల 17వ తేదీన జరగబోవు విశ్వకర్మ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని కుల సంఘం ప్రధాన కార్యదర్శి సత్యరాజ్ కోరారు. ఆదివారం కమ్యూనిటీ భవనం నందు విశ్వబ్రాహ్మణ కులస్తులు అధ్యక్షులు సంతోష్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్నిక జరిగిందని, ఈ ఎన్నికల్లో సత్యరాజ్‌ను కులసభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. అనంతరం నూతన ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ముందుగా తనను నమ్మి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తన పదవీ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ, కుల సభ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే ఈ 17వ తేదీన బుధవారం రోజు విశ్వకర్మ జయంతి పర్వదినాన్ని కుల సంఘం తరఫున ఘనంగా నిర్వహించడానికికుల సభ్యులు నిర్ణయించారు. విశ్వకర్మ జయంతి వేడుకలలో భాగంగా బుధవారం ఉదయం 9 గంటలకు కమ్యూనిటీ భవనం నందు ప్రత్యేక పూజలతోపాటు హోమాది కార్యక్రమాలతో పాటు మధ్యాహ్నం సహపంతి భోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. కావున నియోజకవర్గంలోని విశ్వబ్రాహ్మణ కులస్తు లు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నూతన ప్రధాన కార్యదర్శి కోరారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు మునిరత్నం ఆచారి, కన్నన్ ఆచారి, రామలింగం ఆచారి, సదాశివ ఆచారి తదితర కుల సభ్యులు పాల్గొన్నారు.




### శ్రీ ఆరిమాని గంగమ్మ దేవాలయంలో

## దసరా ఉత్సవాల సందర్భంగా

### కరపత్రాలు ఆవిష్కరించిన ఆలయ కమిటీ
### ఉత్సవ కరపత్రాలను అందించిన పైనేని మురళి



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 14:**
ఎస్ఆర్ పురం మండలం తయ్యూరు పాయకట్టు ఇలవేల్పు శ్రీఆరిమాని గంగమ్మ తల్లి ఆలయంలో 23వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు జరగనున్న దసరా శరవన్నవ రాత్రులు సంబంధించిన కరపత్రాలను ఆలయ కమిటీ నిర్వాహకులు ఆవిష్కరించారు. అమ్మవారి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు భక్తులందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులను పొందాలని కోరారు. ఉత్సవాల సంబంధించిన 2 వేల కరపత్రాలను పైనేని మురళి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వెంకటచలపతి ఆచార్యులు, హిమాచలపతి రెడ్డి, సిద్దయ్య శెట్టి, జలంధర నాయుడు, సుబ్రహ్మణ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చౌడేశ్వరి దేవి ఉత్సవం

## పురాతన ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే

### ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించి... సత్కరించిన కమిటీ

**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 14:**



వీ.కోట మండలంలోని నాయకనేరి అటవీ ప్రాంతంలోని పురాతన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి, చౌడేశ్వరి దేవి ఆలయ ఉత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవాలకు పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా మొదట శ్రీ సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొని స్వామి వారిని వేడుకున్నారు. అతి పురాతన ఆలయం కావడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ ఆలయం ఏర్పాటై ఉండడం గొప్ప విషయంగా ఆయన పేర్కొన్నారు. అక్కడ పురాతన కట్టడాలను పరిశీలించి ఆలయాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అనంతరం అక్కడికి సమీపంలోని చౌడేశ్వరి దేవి ఆలయంలో ఏడాదికోమారు నిర్వహించే ఉత్సవ పూజలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండు ఆలయాల ప్రాశస్త్యాన్ని ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు వివరించారు. అదేవిధంగా ఆలయ మర్యాదలతో సత్కరించి ఆయనకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆ అమ్మవారి చల్లని కృప ప్రజలందరిపై ఉండాలని, వర్షాలు సకాలంలో కురిసి పంటలు బాగా పండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు రామచంద్ర నాయుడు, రంగనాథ్, రాంబాబు, ఈశ్వర్ గౌడ్, సోమశేఖర్, ధీరజ్, శబరీష్, విశ్వనాథ్, భక్త, ఉదయ్, సతీష్, చందు తదితరులున్నారు.

## బోయకొండ కార్మికులకు వేతనాలు ఇవ్వాలి

### యూనియన్ గౌరవ అధ్యక్షులు వాడ గంగరాజు డిమాండ్

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 14:**



బోయకొండలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు వెంటనే ఇవ్వాలని బోయకొండ గంగమ్మ దేవస్థానం కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం బోయకొండలో ఆయన మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు ఇవ్వక పోవడం దారుణంఅన్నారు. అతిత క్కువ వేతనాలు తీసుకునే వారికి నెలనెల 5వ తేదీలోపు వేతనాలు ఇవ్వక పోతే వేతనాలమీద ఆధారపడిన కుటుంబాలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. అధికారులు రకరకాల కుంటి సాకులు పేరుతో వేతనాలు ఆలస్యం చేయడం సరి కాదన్నారు. ఆదివారం బోయకొండ రద్దీగా ఉంటుందని ఆ సమయంలో కార్మికులపై భక్తులు దౌర్జన్యాలు చేస్తున్నారని కార్మికులకు రక్షణగా అధికారులు నిలబడాలని తెలిపారు. ఇప్పటికైనా బొయకొండ కార్మికులకు వేతనాలు వెంటనే ఇవ్వక పోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## సెమినార్‌కు హాజరైన పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా

**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 14:**
అన్నమయ్యజిల్లా పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా ఆహ్వానం మేరకు సినీ నటుడు ఆలీ మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో జరిగిన సైబర్ సెక్యూరిటీ డ్రగ్స్ సెమినార్‌కు హాజరై తమ విలువైన సందేశాన్నిదించారు. మధుకర్ స్వామి ప్రమీల్ అర్జున్ నిర్వహించిన కార్యక్రమంలో పోలీస్ పాల్గొన్నారు. సైబర్ భద్రత నివారణ పై అవగాహన పెంచేందుకు ఈ సెమినార్ ఉపయోగ పడింది.



## భక్తులతో కళకళలాడిన బోయకొండ



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 14:**
కోరిన కోరికలు తీర్చే కల్పవల్లి లోకమాత శక్తి స్వరూపిణిగా పేరుగాంచిన శక్తి క్షేత్రం బోయకొండ పై భక్తుల రద్దీ పెరిగింది.ఆంధ్ర మరియు కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో బోయకొండ కళకళ లాడింది. సాధారణంగా వినాయక చవితి వేడుకల తర్వాత రద్దీ పెరుగుతుంది. అయితే గత ఆదివారం గ్రహణం సందర్భంగా భక్తుల రాకా పలుచగా కనిపించింది. ఈ ఆదివారం ప్రతిభ సంఖ్యలో భక్తులు రావడంతో బోయకొండ భక్త జనసంద్రమైంది, ఆలయ కొండదినాన్ని పురస్కరించుకొని అర్చకులు వేద పండితులు అమ్మవారికీ ప్రత్యేక అభిషేకము అలంకరణ నిర్వహించారు. వివిధ పుష్పాలతో అమ్మవారిని సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూలైన్లు నిండిపోయాయి అధిక సంఖ్యలో వచ్చిన భక్తులను దృష్టిలో ఉంచుకొని ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం వారికి సౌకర్యాలు కల్పించారు. ఆలయ అధికార సిబ్బంది వసతులు సమకూర్చారు.

### యనమల వెంకటముని కర్మక్రియల కార్యక్రమంలో

## సంతాపం తెలియజేసిన టిడిపి నాయకులు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 14:**
వెదురుకుప్పం మండలం తిరుమలయ్య పల్లి పంచాయతీ రెడ్డేపల్లి హెచ్. డబ్ల్యూ. గ్రామంలో టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ మొగులయ్య తండ్రి యనమల వెంకటముని కర్మక్రియల కార్యక్రమానికి పాల్గొన్న నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బట్టే చాణుక్య ప్రతాప్, గ్రామ కమిటీ కార్యదర్శి తాతిరెడ్డి జై చంద్రారెడ్డి నేను, గ్రామ కమిటీ కార్యదర్శి యుగంధర్, సీనియర్ నాయకలు సుధాకర్ రెడ్డి, యువ నాయకులు మురళి, సీనియర్ పాత్రికేయులు గోవిందు,పాల్గొన్నారు.

### రేణిగుంట విమానాశ్రయంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్

## అబ్దుల్ నజీర్‌కు ఘనస్వాగతం



**రేణిగుంట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్14 :**
తిరుపతిలో రెండు రోజుల పాటు జరగనున్న జాతీయమహిళా సాధికారత సదస్సులో పాల్గొనడానికి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కు ఘనస్వా గతం లభించింది. గవర్నర్‌ను స్వాగతించిన వారిలో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, అడిషనల్ ఎస్పీ రవి మనోహరా చారి, శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి, రేణిగుంట తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఉన్నారు.

### తిరుపతి జిల్లా ఎస్పీగా

## సుబ్బరాయుడు నియామకం

**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 14 :**



తిరుపతిజిల్లా పోలీసు వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. సాధారణ బదిలీల్లో భాగంగా సుబ్బరాయుడు తిరుపతి జిల్లా కొత్త ఎస్పీగా బాధ్యతలు స్వీకరించనున్నారు. గతంలో తిరుపతి జిల్లాలో ఎస్పీగా పనిచేసిన అనుభవం ఉంది. ప్రస్తుతం తిరుపతి జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న హర్షవర్ధన్ రాజు ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు.

